నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు | నంద్యాల

ఆదివారం | 12 జనవరి 2025 పేజీలు 8

## సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- శ్రీశైలంలో పంచాహ్నికదీక్షతో శాస్త్రోక్తంగా ఉత్సవాలు ప్రారంభం
- నేటి నుంచి స్వామి అమ్మవార్లకు వాహన సేవలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలమహా క్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నికదీక్షతో ఏడురోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు శనివారం అర్చకులు,వేద పండితులు, స్థానాచార్యులు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు..సంప్రదాయాన్ని అనుసరించి మల్లికార్జునస్వామికి ఏటా మకర సంక్రమణం సందర్భంగా మిగతా 2లో



చండీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### ఇండిచిప్ సెమీ కండక్టర్స్

## ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం

- భారత్‌లో మొట్టమొదటి ప్రైవేట్ సెమీ కండక్టర్ ఫాబ్



ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంటూ సంతకాలు చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భారతదేశం చిప్ తయారీలో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి మరో కీలక మైలురాయిగా, ఇండి చిప్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ తన భాగస్వామి జపాన్‌కు చెందిన ఎంఎస్‌ఈతో మైక్రో టెక్నాలజీ లిమిటెడ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో రూ. 14,000కోట్లకుపైగా పెట్టుబడితో భారతదేశం మొట్టమొదటి ప్రైవేట్ సెమీ కండక్టర్ తయారీ కేంద్రం స్థాపించడానికి ఒక అవగాహన ఒప్పందంకుదుర్చుకుంది. ఈ అత్యాధునిక ఫెసిలిటీ సిలికాన్ కార్బైడ్ చిప్స్ మిగతా 6లో

## వైభవంగా శ్రీదేవిభూదేవి సమేత స్వామివారికి చక్ర స్నానము



2లో

## దేశానికే ఆదర్శమైన ప్రాజెక్టు గ్రీన్ కో





సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- రెవెన్యూ, ఫారెస్ట్ ల మధ్య ఉన్న వివాదాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్ గ్రీన్ కో
- ఐటీ తర్వాత గ్రీన్‌ఎనర్జీ పై దృష్టి పెట్టిన సీఎం చంద్రబాబునాయుడు
- ప్రత్యక్షంగా 12వేలమంది, పరోక్షంగా40వేల మందికి ఉపాధి
- ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ,కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యే లు,గ్రీన్ కో అధికారులు

**ఓర్వకల్లుమేజర్ న్యూస్ :** దేశానికే ఆదర్శమైన ప్రాజెక్టు గ్రీన్ కో అని డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం లో ఏర్పాటు చేసిన అల్ట్రా మెగా సోలార్ పార్క్, గ్రీన్ కు ఇంటిగ్రేటెడ్ రెన్యువల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఏరియల్ వ్యూ సందర్శనకు శనివారం డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఓర్వకల్లు విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, ఎస్పీ బిందు మాధవ్, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు జయ నాగేశ్వర రెడ్డి, బొగ్గుల దస్తగిరి, గ్రీన్ కో ప్రాజెక్టు ప్రతినిధులు స్వాగతం పలికారు. మిగతా 2లో



గ్రీన్‌కో ప్రాజెక్టు దృశ్యాలు

### పొగాకు రైతు విలవిల..

## యాజమాన్యం జేబు కళకళ

- సాగులో ఒక ధర..పంట చేతికి వచ్చాక మరో ధర
- ఇష్టమైతే ఇవ్వండి ..కష్టమైతే తీసుకెళ్ళండి
- యాజమాన్యం మోసానికి బలైన పొగాకు రైతు
- లోపించిన సంబంధిత అధికారుల పర్యవేక్షణ

6లో



గోడౌన్‌కు పొగాకును తరలించిన రైతులు

- శని ఆది వారాలు వచ్చిందంటే అక్రమార్కులకు పండగే..
- యథేచ్ఛగా ఎర్రమట్టి తరలింపు కొనసాగిస్తున్న అక్రమార్కులు
- అక్రమార్కుల దోపిడితో కొండలు సైతం కనుమరుగు
- బడా నాయకుల పేరుచెప్పి దందా నడుపుతున్న చోటా నాయకులు
- పత్తాలేని మైనింగ్ అధికారులు
- పట్టుబడ్డ అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు..

6లో

### అక్రమంగా

## ఎర్రమట్టి తరలింపు..!



ఎర్రమట్టిని తీస్తున్న జెసిబి

### అక్రమార్కులకు అడ్డాగా

## మంత్రాలయం బస్టాండ్

7లో



బస్టాండ్ ప్రాంగణంలో భక్తుల కార్లు ,ఇసుక డంప్ చేసిన దృశ్యం

- అక్కడే అక్రమ ఇసుక వ్యాపారాలు
- ఇసుక డంపింగ్ చేశారా..?
- వసతి సముదాయాల వారిదే ఇష్టారాజ్యం
- కారు పార్కింగ్ నిలయంగా బస్టాండ్
- అధికారుల మాట వినని లాడ్జ్ యజమానులు
- ఆర్టీసీ బస్సులకు ఇబ్బంది పై అధికారులే పట్టించుకోవాలి

# దేశానికే ఆదర్శమైన ప్రాజెక్టు గ్రీన్ కో

(మొదటి పేజీ తరువాయి)









అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో గ్రీన్కో రెన్యువల్ ఎనర్జీ ప్రాజెక్టు ను జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, గ్రీన్ కో యాజమాన్యంతో కలిసి గని,పిన్నాపురంలలోని ప్రాజెక్టు ను ,ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం అప్పర్ ఇంటెక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్, పవర్ హౌస్ తదితర ప్రాంతాలను సందర్శించారు, ప్రాజెక్టు పనితీరు రెన్యూవబల్ ఎనర్జీ ఉత్పత్తి గురించి ప్రాజెక్టు వివరాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రీన్ కో కంపెనీలో డిప్యూటీ సీఎం, నంద్యాల జిల్లా కలెక్టర్, కర్నూలు జిల్లా కలెక్టర్, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, గ్రీన్ కో కంపెనీ యాజమాన్యంతో కలిసి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గ్రీన్ కో కంపెనీకి చాలా ప్రతిష్టాత్మకమైన పేరు ఉందని కంపెనీ ఇప్పటికే భారత దేశంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టిందని, ఇవి కాకుండా అదనంగా మరో 20 వేల కోట్లు పెట్టుబడి పెట్టబోతున్నారన్నా రు. 2014లో గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం చంద్రబాబు నాయుడు ని కలిసి ప్రాజెక్టును వివరించడం జరిగిందని అప్పుడు కంపెనీ యాజమాన్యాన్ని ప్రోత్సహించడం జరిగిందని, నీటిని గాలిని సోలార్ ను వాడుతూ ఇంటిగ్రేటెడ్ పవర్ తయారు చేయడం కోసం 2021లో కర్నూలు జిల్లాలో రాళ్లు రప్పలతో నిండి వ్యవసాయానికి పనికిరాని భూముల్లో గ్రీన్ కో కంపెనీ అద్భుతమైన ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిందని ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రత్యక్షంగా 12వేల మందికి పరోక్షంగా 40 వేల మంది కి ఉపాధి లభిస్తుందని ఐటీ తర్వాత గ్రీన్ ఎనర్జీ పైన సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించారని, కంపెనీ ప్రారంభించేటప్పుడు ఫారెస్ట్కు సంబంధించిన 365 హెక్టర్‌లు కేంద్ర ప్రభుత్వం ద్వారాఇవ్వడం జరిగిందని అందుకు కంపెనీనెల్లూరులో 365 ఎకరాల భూమిని ఫారెస్ట్ వారికి ఇవ్వడంతో పాటు అదనంగా 36 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని రెవెన్యూ ఫారెస్ట్‌ల మధ్య 45 హెక్టార్ల భూ వివాదం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక తమ దృష్టికి వచ్చిందని,గతంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమిని గ్రీన్కోకు అప్పగించడం జరిగిందని, 1962లో అప్పుడు ఉన్న ప్రభుత్వం కొంతమంది రైతులకు పట్టాలను మంజూరు చేయడం జరిగిందని రెవెన్యూ రికార్డు ప్రకారం రెవెన్యూకు చెందుతుందని, ఫారె స్ట్ వారు మా రికార్డు ప్రకారం మా బూబాగమనే సమ స్య తమ దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిశీలించడం కోసమే ఆఫీసులో కూర్చుని చూడడం కన్నా నేరుగా ఫీల్డ్‌కు వచ్చి చూడటం వేరన్న ఉద్దేశంతోనే నేడు ఇక్కడికి రావడం జరిగిందని ఈ సమస్యపై కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా చూస్తామన్నారు అదేవిధంగా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రాజెక్టు గ్రీన్కో అని ఉత్పత్తి చేయబడిన పవర్ 43లక్షల గృహాలకు 200 యూనిట్ల దాకా అందించడం జరుగుతుందని, అదే విధంగా రైతులకు 50 % లోడ్ తీర్చగలరని రాష్ట్రా నికి అవసరమైన మూడో వంతు ఎనర్జీని ఈ ప్రాజెక్టు తీర్చే అ వ కా శ ం ఉంటుందన్నారు.



భారత దేశంలోనే ప్రధానమం త్రి ప్రత్యేక్కించి వన్నే షన్ వన్ ఎనర్జీ కాన్సెప్ట్ ద్వారా మన ఎనర్జీ అవ సరాలను మనమే సమకూర్చుకునే లా చేస్తున్నారని రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చిన ఎనర్జీని విదేశాల కు కూడా విక్రయించి ఫారిన్ ఎక్చైజ్ రెవెన్యూవచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈప్రాజెక్టు కర్నూలు నంద్యాల జిల్లాల కే కాక మొత్తం భారతదేశానికే పేరు తెచ్చే ప్రాజెక్టు అని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద గ్రామాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్, పాలిటెక్నిక్ ఐటిఐ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని,ఆవుల సంతతి పెంచేలా గోకులాలు ఏర్పాటు చేసి స్థానిక గ్రామాలకు సహకరించాలని, పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా చూడాలని యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలకు మొదటి ప్రాధాన్యతగా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రాజెక్టు గ్రీన్ కో ప్రాజెక్టు అని రాబోయే కాలంలో ఇది పర్యాటక ప్రాంతం అవుతుందని అన్నారు. కడప కర్నూలు చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ ఫారెస్ట్ భూములు అధికంగా ఉన్నాయని అటవీ భూములు ఎంత అన్యాక్రాంతం అయ్యాయి అనే దానిపై అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ చేపడతామని తర్వాత తానే స్వయంగా ఫీల్డ్ లోకి వెళ్తానని తెలిపారు. సమావేశం అనంతరం అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరి వెళ్లారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సీఈవో కృష్ణ, నంద్యాల కర్నూలు జిల్లాల,ఫారెస్ట్ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీదేవిభూదేవి సమేత స్వామివారికి చక్రస్నానము

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :**

ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా పుష్య శుద్ధ ద్వాదశి శనివారం ఉదయం ఆలయ వేద పండితులు జ్వాల చక్రవర్తి, కల్యాణ చక్రవర్తి ఆలయ అర్చక బృందం చతుస్థానార్చన,బలిహారణ, మహాపూర్ణహుతి,మహాకుంభప్రోక్షణలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో అత్యంత ముఖ్య ఘట్టామైన శ్రీదేవిభూదేవి సమేత స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ ఉప కమిషనర్ ఎం.రామాంజనేయులు దంపతుల ఆధ్వర్యంలో చక్ర స్నానమును మద్దిలేరు వాగు కోనేరు నందు నిర్వహించారు.

**విద్యుత్ కాంతుల అలంకరణలో తెప్పోత్సవం :**
మద్దిలేరు వాగు కోనేరులో సాయంత్రం విద్యుత్ కాంతుల శోభతో, వివిధ అలంకరణలో శ్రీ స్వామిఅమ్మవార్ల తెప్పోత్సవం కన్నుల పండువగా వేదపండితులుప్రత్యేక పూజలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి బ్రహ్మోత్సవాలు,మహాశివరాత్రి సందర్భంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ మేరకు శనివారం ఉదయం 8.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమ శాస్త్రాను సారంగా జరిపించారు. బ్రహ్మోత్సవ ప్రారంభ సూచికంగా దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు దంపతులు,ఆలయ అధికారులు,ఆలయ అర్చకులు, వేదపండితులు సంప్రదాయబ ద్ధంగా యాగశాల ప్రవేశం చేశారు. అనంతరం వేదపండితులు చతుర్వేదపారాయణలతో వేదస్వస్తి నిర్వహించారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. గణపతిపూజ,వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తి పుణ్యాహవాచనం జరిపించారు. ఆనంతరం బ్రహ్మోత్సవ నిర్వహణకు ఆధ్వర్యం వహించే శివపరివార దేవుడైన చండీశ్వరునికి విశేషపూజలు జరిపారు. చండీశ్వర ఆర్చన తరువాత కంకణాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయ ఈవో,అధికారులు,అర్చకులు, స్థానాచార్యులు కంకణాలు ధరించారు. అనంతరం రుత్విగ్వరణం, ఆఖండ దీపారాధన, వాస్తుపూజ,వాస్తుహోమం, మండపారాధనలు,కలశస్థాపన, పంచావరణార్చనలు, జపానుష్టానములు,పారాయణలు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు అంకురార్పణ చేశారు. ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత ప్రదేశంలోని మట్టిని సేకరించి సంప్రదాయబద్ధంగా యాగశాలకు తీసుకువచ్చి,ఆ మట్టిని 9 పాలికలలో (మూకుళ్లలో) నింపి దాంట్లో నవధాన్యాలు పోసి పూజలు నిర్వహించారు.

**సకల దేవతలను ఆహ్వానిస్తూ.. ధ్వజారోహణ :** ఆలయ ప్రాంగణంలోని ప్రధాన ధ్వజస్తంభం మీద పతావిష్కరణ చేయడమే ధ్వజారోహణ. ఈ కార్యక్రమంలో ఒక కొత్త వస్త్రంపై పరమ శివుని వాహనమైన నందీశ్వరుని, అష్టమంగళచి త్రాలను చిత్రీకరిస్తారు. దీన్నే నందిశ్వజపటం అంటారు. ఈ నంది ధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తీసుకువచ్చి చండీశ్వర స్వామి సమక్షంలో పూజలు నిర్వహించారు. అలాగే భేరిపూజలో డోలు వాద్యానికి పూజలు చేశారు. ఆనంతరం నాదస్వరంపై ఆయా రాగాల ఆలాపనతో దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ముక్కోటిదేవతలను,సకల సృష్టిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేం దుకుగాను ఈ ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆలయ వేద పండితులు శాస్త్రోకంగా చేపట్టిన కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**నేడు భృంగివాహనసేవ :** సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ నిర్వహిస్తారు. భృంగివాహనంపై ప్రత్యేకంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను ఆశీనులను చేసి ప్రత్యేక పూజల అనంతరం గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తారు.









# రైతులకు వరంగా మారనున్న గోకులాలు

● డ్వామ పి డి పి.వెంకట రమణయ్య:

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రైతులు వ్యవసాయంతో పాటు పడి పశువులను పెంచి, అభివృద్ధి వైపు నడవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు ఉపాధి హామీ పథకం ద్వార రైతులకు 90% సబ్సిడి తో గోకులం షెడ్లను నిర్మించుకునేల ప్రోత్సహిస్తున్నారని, ఈ గోకులాలు రైతులకు వరంగా మారనున్నాయని డ్వామ పి డి వెంకట రమణయ్య పేర్కొన్నారు. శనివారం ఓర్వకల్లు మండల పరిదిలోని హుస్సైనాపురం గ్రామములో సి.మహేంద్ర అనే రైతు నిర్మించుకున్న గోకులం షెడ్లను డ్వామ పి డి పి.వెంకట రమణయ్య పశువు సంవర్ధక శాక జేడి జి.శ్రీనివాస్ మరియు గ్రామ సర్పంచ్ సి.గోవర్ధనమ్మ ప్రారంబించారు. ఈ సందర్బంగా డ్వామ పి డి పి.వెంకట రమణయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వార ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు గోకులాలను నిర్మించు కునేల ప్రోత్సహిస్తుంది అని అన్నారు. ఈ గోకులాలలో రైతులు పాడి, పశువులకు సంరక్షణ కల్పించి, పాడిని అధిక ఉత్పత్తిని చేయాలన్నారు. రైతులకు వ్యవసాయం తో పాటు, పాడి పరిశ్రమ ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతారని గుర్తించి, రైతులను ప్రోత్సహిస్తున్దన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో అర్హులైన రైతులకు



గోకులాలను మంజూరు చేస్తున్నాము అన్నారు. 4 గేదెలు లేదా ఆవు ఉంటె షెడ్ నిర్మాణానికి 1.85లక్షలు మరియు 6 ఉంటె 2.30 లక్షలు నిధులు మంజూరు చేసి, షెడ్లు నిర్మిస్తున్నాము అన్నారు. గ్రామీణ ప్రాంతముల్లోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో యంపిడిఓ యం. శ్రీనివాసులు, ఎపిడి డి.లక్ష్మన్న, కోర్స్ డైరెక్టర్ నాగ ఎర్రమల, ఎపిఓ పి.కుమార్ సాయినాథ్, ఇసి పెంచలయ్య, టి ఏ మధు శేకర్, ఫ్‌ఏ శ్రీనివాసులు, మండల పశు వైద్యులు మనోజ్, మదన్ ఏడిఏ పార్ధసారది, పంచాయతి కార్యదర్శి సురేష్ గ్రామా సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు పెద్ద స్వామి, సుధాకర్, నాగరాజు, గోవిందు పలువురు రైతులు పాల్గొన్నారు.

# వైకాపాలో మంచి గుర్తింపునిచ్చారు



నూతన కన్వినర్లనను సన్మానించిన వైకాపా శ్రేణులు

● కన్వినర్ల నియామకం పట్ల జగనన్నకు కృతజ్ఞతలు

● బుట్టా, ఎర్రకోట అడుగుజాడల్లో పార్టీని బలోపేతం చేస్తాం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి వైకాపాలో కష్టపడిన వారిని గుర్తించి మంచి గుర్తింపుని ఇస్తున్నారని ఆయన ఆశయసాదనలో పయనించడం జరుగుతుందని ఎమ్మిగనూరు పట్టణ కన్వినర్ కామర్తి నాగేశప్ప, నందవరం మండల కన్వినర్ జె. శివారెడ్డిగౌడు, గోనెగండ్ల మండల కన్వినర్ మాజీ ఎంపిపి వేముగోడు కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం వైకాపా పార్టీ కార్యాలయంలో వారు విలేఖర్లతో మాట్లాడుతూ పట్టణంలోని అందరి నాయకులను, కార్యకర్తలను లుపుకుని వైకాపాను బలోపేతం చేసా్తని కామర్తి నాగేశప్ప పేర్కోన్నారు. నందవరంలో కూడా పార్టీకి గట్టి పునాదులు వెయ్యడం నాముందున్న కర్తవ్యం అంటూ శివారెడ్డిగౌడు అన్నారు. గోనెగండ్ల మండలంలో అందరూ నాయకులను ఓ తాటిపైకి తీసుకొచ్చి గత వైభవంతో పార్టీకి పుణాదులు నిలబెడతాఅని కృష్ణారెడ్డి పేర్కోన్నారు. మమ్ములను గుర్తించిన ఎమ్మిగనూరు పార్టీ కన్వినర్ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. వారితో కలిసి ఎమ్మిగనూరులో పార్టీ నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటాం అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, వైకాపా చేనేత విభాగం జిల్లా అద్యక్షులు శివప్రసాద్, గడ్డం నారాయణరెడ్డి, పాల శ్రీనివాసరెడ్డి, మీసాల నీలకంఠప్ప, గడిగె చంద్రశేఖర్, పామయ్య, నరసింహులు, లతారెడ్డి, కడిమెట్ల నాగార్జున, గోకారమ్మలు నూతన కన్వినర్లకు పూలమాలలు వేసి సన్మానించారు. నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూములిచ్చిన ప్రతి రైతుకు ఉద్యోగం ఇవ్వాలి

**బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి**



కంపెనీ ఇంచార్జ్‌తో మాట్లాడుతున్న బీజేపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా, జొన్నగిరి పరిసర ప్రాంతాలలో బంగారు నిక్షేపాలు ఉండటంతో వాటిని వెలికి తీయడానికి జియో మైసూర్ కంపెనీ వారికి దాదాపు 1500 ఎకరాల భూమిని ప్రభుత్వం వారికి లీజుకు మంజూరు చేసిందని, అయితే భూములిచ్చిన ప్రతి రైతుకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం జియో మైసూర్ కంపెనీ చేస్తున్న పనుల దగ్గరకు వెళ్ళి స్థానిక అధికారులతో ఆయన మాట్లాడుతూ 1500 ఎకరాల భూమిని రైతుల నుండి తీసుకొని ప్రభుత్వం కంపెనీకి లీజుకు అనుమతులు ఇచ్చిందని, అయితే కంపెనీ వారు రైతుల నుండి కేవలం 350 ఎకరాలు మాత్రమే కొనుగోలు చేసి అక్కడ తవ్వకాలు ప్రారంభి, ఫ్యాక్టరీని నిర్మించడం రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కొనుగోలు చేసిన 350 ఎకరాల భూమి కూడా రైతులకు ఇచ్చిన పరిహారం చాలా తక్కువేనని రైతులు బీజేపి నాయకులతో వాపోయారు. కావున భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు వారి పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, పరిశ్రమ చుట్టూ ఉన్నటువంటి ఇతర పొలాల రైతులకు సైతం గుత్తలు చెల్లించేలా చూడాలన్నారు. అనంతరం కంపెనీ ఇంచార్జ్ రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిఎన్.ఈరన్న, రాష్ట్ర నాయకులు తెగదొడ్డి తిమ్మారెడ్డి, హరినాయుడు, నూర్‌భాషా, వెంకటేష్‌యాదవ్, ఆంజనేయులు, బొల్లవానిపల్లె రైతులు వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పగిడిరాయి, జొన్నగిరి రైతులు పాల్గొన్నారు.

## మినీ గోకులం షెడ్లు ప్రారంభం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలం లోని పలు గ్రామాల్లో మినీ గోకులం షెడ్లను ఎంపీడీవో వర ప్రసాదరావు, పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. 2024 - 2025 సంవత్సరానికి గాను జాతీయ ఉపాధి పథకం కింద భీమునిపాడు గ్రామంలో ఒకటి, కంపమళ్ళలో ఒకటి, వెలగటూరులో ఒకటి, చిన్న కొప్పెర్లల్లో ఒకటి, పెద్దకొప్పెర్లల్లో ఒకటి, వల్లంపాడులో మూడు, కలుగోట్ల ఒకటి, రేవనూరులో ఒకటి గోకులం షెడ్లను ప్రారంభించినట్లు పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పశువుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ షెడ్ల వల్ల పరిశుభ్రంగా ఉండటంతో పాటు పాల దిగుబడి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీవిద్య, కలుగోట్ల పశువైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న ఎంపీడీవో, పశువైద్యాధికారి

## రెడ్ల ఐక్యమత్యానికి ఓ.కె రెడ్డి సేవలు చిరస్మరణీయం



మృతుడి భార్యకు రూ.10వేలు అందిస్తున్న సంఘం నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ మండల పరిధిలోని రెడ్ల ఐక్యమత్యానికి ఓ.కె రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అకాల మృతి రెడ్డి సంఘానికి తీరనిలోటని రెడ్డి సమాజిక సేవా సంఘం డోన్ అధ్యక్షులు కె.లక్ష్మికాంత రెడ్డి, కార్యదర్శి జీవి.కృష్ణారెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని తారకరామనగర్‌లోని ఓ.కె రెడ్డి స్వగృహానికి చేరుకొని, ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి రెడ్డి సంఘం సభ్యులు, రెడ్డి సోదరులు నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి భార్యకు అంత్యక్రియలకు రెడ్డి సామాజిక సేవా సంఘం తరపున రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, రెడ్డి ప్రముఖులు, రెడ్డి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి విన్నవించిన ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్



రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** అన్ని మండలాల కన్నా హొళగుంద మండలం అన్ని విధాలుగా పూర్తీగా వెనకబడి ఉందని మండలాభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మండల పరధిలోని ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు.శనివారం మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యలయంలో కలిసి ప్రధానంగా హొళగుంద,డణాపురం రోడ్డును మరమ్మత్తు చేయాలని కోరారు.మండలానికి నిధులు సమకూర్చి అభివృద్ధి బాటలో నడపాలని కోరామన్నారు. జిల్లా కలెక్టర్‌కు తెలియజేసి మండల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## మండల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి



**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని సీబిఎన్ ఆర్మీ మండల ఆధ్యక్షుడు ముల్లా మోయిన్ మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు.మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యలయంలో రాష్ట్ర శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ అహ్మద్,ముస్తాక్ అహ్మద్ సహకారంతో ముఖ్యమంత్రిని కలిసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.హొళగుంద డణాపురం ఆర్అండ్‌బి రోడ్డు సమస్యతో పాటు మండలంలోని నెలకొన్న వివిధ సమస్యలను తెలిపామన్నారు.ఆదేవిధంగా ముస్లీం మైనార్టీల ఈద్గా,స్మశాన వాటికకు ప్రహారి గోడను నిర్మించాలని కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పకుండా మండల సమస్యలను పరిష్కరిస్తామనని హామీ ఇచ్చారన్నారు.తాలూకా ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ ఆధ్వర్యంలో సమస్యలు కచ్చితంగా పరిష్కారం అవుతాయని మోయిన్ ధీమా వ్యక్తం చేశారు.

## వర్గీకరణను అడ్డుకోవడమే మాలల లక్ష్యం



గోడ పత్రికలను విడుదల చేస్తున్న మాలల సంఘం నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడమే మాలల అంతిమ లక్ష్యమని మాల సంఘాల జేఏసి నాయకులు యాట ఓబులేసు, మాల మహానాడు సీనియర్ నాయకులు మాధవస్వామి, కేదార్‌నాథ్, న్యాయవాది నారాయణ, మాజీ కౌన్సిలర్లు జాన్సన్, శ్రీరాములు, మాల మహానాడు మండల అధ్యక్షులు రాజశేఖర్, ఓబయ్య, ఉపాధ్యాయుడు లక్ష్మన్న, మాల మహానాడు సీనియర్ నాయకులు రామ్మోహన్‌లు అన్నారు. శనివారం పట్టణంలో నియోజకవర్గ మాలల సంఘం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 23వ తేదిన నిర్వహించే రాయలసీమ యుద్ధగర్జన సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ప్రతి మాల కుటుంబంలో చైతన్యం తీసుకొచ్చి ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి మాలలు సభకు తరలివచ్చే విధంగా స్థానిక మాలల సంఘం నాయకులు సైతం మాలల కులస్తులకు అవగాహన పెంచి, వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. అనంతరం సభకు సంబందించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాలల సంఘం నాయకులు కౌన్సిలర్ నాగేంద్ర, తేజ్, ప్రభాకర్, రమేష్, శ్రీనివాసులు, రమణమూర్తి, మేఘనాథ్, శివకుమార్, పృద్వీరాజు, జయకృష్ణ, జెర్మియా తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయ స్థాయి నేషనల్ రోల్‌బాల్ పోటీలు


విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని రిడ్జ్ పాఠశాలలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న జూనియర్ నేషనల్ రోల్ బాల్ పోటీలు శనివారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి రాజ్య సభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో 20రాష్ట్రాల నుంచి క్రీడాకారులు కర్నూలు నగరానికి వచ్చి జాతీయ స్థాయి క్రీడలు ఆడటం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. స్కేటింగ్‌తో రోల్‌బాల్ ఆడటం సాహసంతో కూడిన ఆట అన్నారు. ఈ ఆటను జాతికి పరిచయ చేసిన రాజు మాస్టర్‌కు ప్రత్యేక అభినందించారు. అనంత రం పాఠవాల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య మాట్లా డుతూ క్రీడల వల్ల మంచి సహృదయత పెంపొందు తుందన్నారు. జాతీయ స్థాయి క్రీడల వల్ల విద్యార్థు ల్లో స్నేహభావం పెరుగుతుందన్నారు. రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జివిఎం.మోహన్‌కుమార్, పాఠశాల సీఈవో గోపినాథ్, రవీంద్ర గ్లోబల్ స్కూల్ సీఈవో జి.వంశీధర్, రోల్‌బాల్ నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ చంద్రమౌళి, రోల్‌బాల్ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కన్వీనర్ సునిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

**విజేతలు వీరే:** నేషనల్ జూనియర్ రోల్‌బాల్ బాలుర విభాగంలో విజేతలుగా రాజస్థాన్ జట్టు ప్రథమ స్థానంలో, తమిళనాడు జట్టు ద్వితీయ స్థానంలో, గుజరాత్ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో అస్సాం జట్టు ప్రథమ స్థానంలో, రాజస్థాన్ జట్టు ద్వితీయ స్థానం, మహారాష్ట్ర జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి.

## స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న

● జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష పేర్కొన్నారు. శనివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోనికాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న నంద్యాల జిల్లోని సంజామల మండలం నొస్సం గ్రామానికి చెందిన సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు 1807 జనవరి 11న జన్మించారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన సైన్యాధ్యక్షుడిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో వెంకటనారాయణమ్మ, జిల్లా వెనుకబడి తరగతుల సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, వడ్డే కులం చెందిన నాయకులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

## వడ్డే ఓబన్న పోరాటస్ఫూర్తి మరువలేనిది

● అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌జి.హుసేన్‌పీరా


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తి మరువలేనిదని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుసేన్‌పీరా అన్నారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని శనివారం నగరలలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికి ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి వడ్డే ఎన్న వీరోచితంగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సోమశేఖర్‌నా యుడు, నారాయణ, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## కాటసానిని కలిసిన అశోక్‌వర్ధన్‌రెడ్డి


కాటసాని రాంభూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఏ.అశోక్‌వర్ధన్‌రెడ్డి, కల్లూరు మండల అధ్యక్షునిగా నియమి తులైన వై.రామక్రిష్ణారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డిని పూలమాల, శాలువాతో సత్కరించారు. పర్ల గ్రామ నాయకులు మాజీ జడ్పీటీసీ సుంకన్న, వైసీపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ శేఖర్, యేసు, హరి, తిక్కన్న, పుసులూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రేవనూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని రేవనూరు పోలీస్ స్టేషన్‌ను ఆళ్ళ గడ్డ డీఎస్పీ రవికుమార్ శనివారం తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, జూదం, నాటు సారా వంటి వాటిపై కఠిన చర్యలు తీసు కోవాలని, ముఖ్యంగా ఆయా గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి నిఘా పెంచాలని అన్నారు. సీఐ హనుమంతునాయక్, ఎస్ఐ భూపాలుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి




**కర్నూలు, మేజర్‌న్యూస్:** నగరంలోని బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శని వారం వడ్డే ఓబన్న జయంతిని ఘ నంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమా లలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నక్కలమిట్ట శ్రీనివా సులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుక లను జనవరి 11న అన్ని జిల్లా కేంద్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదరి వెంపెంట రాంబాబు, బీసీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కటికె క్రిష్ణోజీరావు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌యార్డుకు నాలుగురోజులు సెలవులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డుకు సంక్రాంతి పండుగ సందర్భంగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు సెక్టరీ జయలక్ష్మి తెలిపారు. రైతులు కందులు, వేరుసెనగ, సెనగలు మార్కెట్‌కు తీసుకరావద్దని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని రుద్రవరం గ్రామానికి చెందిన మాదిగ మహేష్(28) అనే యువకుడు అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహేష్ అదే గ్రామానికి చెందిన సోమేష్ అనే వ్యక్తి దగ్గర రూ.2లక్షలు అప్పు తీసుకున్నాడు. సోమేష్ అప్పు కట్టాలని ఫోన్‌లో అడుగుతుండటంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై మృతుడు భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో నివాసముంటున్న తెలుగు యుగంధర్(30) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గొందిపర్ల గ్రామానికి చెందిన యుగంధర్ వన్‌టౌన్ పరిధిలో ఉంటూ బేల్దారి పనిచేసుకుంటూ కుటుంబంతో ఉంటున్నాడు. అయితే మద్యానికి బానిసైన యుగంధర్ భార్య మందలించడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యచేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బంధువులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పాముకాటుకు రైతు మృతి



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోని కటార్‌కొండ గ్రామానికి చెందిన రైతు బోయ లక్ష్మన్న(62) పాముకాటుకు గురైయి మృతి చెందారని ఎస్సై కె. మల్లికార్జున చెప్పారు. రైతు బోయ లక్ష్మన్న ఉదయం నుంచి పోలం దగ్గర కోతులకు కాపలగా ఉంటు రాత్రి తిరిగి గ్రామానికి వస్తూండగా పాదం పై పాముకాటు వేయడంతో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చెస్తున్నామని ఎస్సై పేర్కోన్నారు.

## దొంగ అరెస్టు, రిమాండ్


పోలీసుల అదుపులో దొంగ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని వివిధ ప్రాంతాల్లో బైక్ దొంగతనాలు చేస్తున్న సయ్యద్‌షరీఫ్ అనే దొంగను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 10బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. టుటౌన్ సీఐ నాగరాజరావు తెలిపిన వివరాల మేరకు.. దేవనకొండ మండలం ఎం.కొట్టాల గ్రామానికి చెందిన సయ్యద్‌షరీఫ్ కర్నూలు నగరంలోని ఇందిరానగర్‌లో నివాసముంటున్నాడు. గత కొంతకాలంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసిన బైక్‌లను దొంగతనం చేస్తున్నాడు. దీనిపై నిఘా పెంచిన పోలీసులు టుటౌన్ ఎస్ఐ మోహన్‌కిషోర్‌రెడ్డి, సిబ్బంది మహేంద్ర, శ్రీనివాసుల, లక్ష్మణ్‌నాయక్‌లతో నగర శివారులోని రెండు వాగుల వంక వద్ద ఉన్న సయ్యద్‌ను అరెస్టు చేసి విచారణ చేపట్టారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు తుంగభద్ర నది ఒడ్డున దొంగతనం చేసి దాచి ఉంచిన 10బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

## గడ్డివాము దగ్ధం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండల పరిధిలోని కె.మార్కాపురంలో శనివారం రేడుమూరు వెంకటేశ్వర్లుకు చెందిన వరిగడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించారు.గమనించిన గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందిండంతో వారు హుటాహుటినా వచ్చి మంటలను ఆర్పివేశారు. దీంతో రైతుకు రూ.40వేలు వరకు నష్టం రిగింది. కొంతమంది వ్యక్తులపై అనుమానాలు ఉన్నాయని, ఆర్.వెంకటేశ్వర్లు తెలిపారు.


మంటలను ఆర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

# మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** మండలం కోట కందుకూరు గ్రామంలో మినీ గోకులం షెడ్ ను శనివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో మొత్తం 120 గోకులం షెడ్లు రావడం జరిగిందని, ఇప్పటికి 30 గోకులం షెడ్లు కంప్లీట్ అవ్వడం జరిగిందన్నారు. దాదాపుగా 2 కోట్ల 76 లక్షల రూపాయలు ఆళ్లగడ్డ తాలూకా కు నిధులు మంజూరు కావడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం లో గోకులం షెడ్లను ఎత్తేసి కట్టుకున్న వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో ఎవరైతే గోకులం షెడ్డు కట్టించుకున్నారో వారికి అమౌంట్ ఇవ్వడమే కాకుండా కొత్త గోకులాలను కూడా తెచ్చి రైతులను ఎంతో ఆదుకోవడం జరిగిందన్నారు . తిరుమల వైకుంఠ ఏకాదశి నాడు జరిగిన ఘటనను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యంత్రి పవన్ కళ్యాణ్ లు క్షతగాత్రులనుకలిసి భరోసా ఇవ్వడం జరిగింది అన్నారు.వైసీపీ నాయకులను మేము సూటిగాఅడుగుతున్నాం అని గతంలో కూడా వైజాగ్ లో ఎల్జి ఫార్మర్స్ దగ్గర గ్యాస్ పేలి చాలామంది చనిపోవడం జరిగింది అని దీనిని మేము రాజకీయం చేయలేదు అన్నారు. ఎందుకంటే ఇవన్నీ మన చేతుల్లో లేనివి అని అన్నారు. వైసిపి నాయకులు నీచ రాజకీయాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.వైసిపి నాయకులు గెలిచింది 11 సీట్లు వాళ్ళు అసెంబ్లీకి రావడం మానేశారు అసెంబ్లీకి వస్తేనే కదా సమస్య లేదు తెలిసేది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మహబూబ్ ఖాన్, టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా , మాజీసర్పంచ్ రామోహన్ రెడ్డి, నాగ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు తెలుగు సాంప్రదాయాలను పాటించాలి



మాట్లాడుతున్న ఆకె రవికృష్ణ ఐపిఎస్

**దేవనకొండ మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు టెక్నాలజీకి అలవాడు పడ్డారు కానీ నేటి యువత టెక్నాలజీని మంచి పనులకు ఉపయోగిస్తూ విద్యతో పాటు మన తెలుగు సాంప్రదాయాలను తప్పకుండా పాటించాలని కప్పట్రాళ్ల దత్త పుత్రుడు ఆకె రవికృష్ణ ఐపిఎస్(ఈగల్ ఐజి) పిలుపునిచ్చారు.

● సంక్రాంతి సంబరాలలో ఆకె రవికృష్ణ ఐపిఎస్

శనివారం మండల పరిదిలోని కప్పట్రాళ్ల గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంభరాల క్రీడలను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.తమ గ్రామానికి ఆకె రవికృష్ణ రావడంతో గ్రామంలోని ప్రజలు మూకుమ్మడిగా పూల వర్షం కురిపిస్తూ,బాణ సంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేను నా విధుల పట్ల ఎక్కడున్నా కప్పట్రాళ్ల గ్రామ ప్రజలు తన మనస్సులో ఉంటారని మీ సంతోషాన్ని నా సంతోషంగా భావిస్తానని తెలిపారు.అదే విధంగా మీరు కూడ గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా మీ కుటుంబ సభ్యుల సంతోషం కొరకు మంచిగా ఉంటూ పనులు చేసుకొని మీ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు.మీ పిల్లలకు మీరు ఏమీ ఇవ్వకపోయినా వారికి చదువుకునే అవకాశం ఇవ్వాలని అప్పుడే మీతో పాటు మీ పిల్లలు కూడా ఉన్నత స్థానంలో నిలుస్తారని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ వంశీనాథ్,పోలీసు సిబ్బంది,ఆయా శాఖల అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

– 72మినీగోలంకు షెడ్లు ప్రారంభించిన టీడీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ నాయకులు, అధికారులు అన్నారు. శనివారం మండలంలో రూ. 1.57కోట్లతో నిర్మించని 72మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. జి.ఎర్రగుడి, మిద్దెతాండ, జప్లతాండ, చెరువుతాండ, గిరిగేట్ల, అమీనాబాద్, చెన్నంపల్లి గ్రామాల్లో మినీగోకులం షెడ్లను శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, ఎంపీపీ ఎర్ర నాగప్ప, జడ్పీటీసీ పులికొండనాయక్, సర్పంచులు మధుబాబుచౌదరి, లక్ష్మి, మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తిమ్మయ్యచౌదరి, మాజీ సర్పంచులు బీసీ వెంకటస్వామి, మనోహర్‌చౌదరి, పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ బీసీ చంద్రశేఖర్‌యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోకులం షెడ్లను కూటమి ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఈ



గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో జొన్నగిరి పశువైద్యాధికారి బాలక్రిష్ణ , జూనియర్ ఇంజనీర్ ప్రదీప్, టీఏలు పదిరప్ప, రామక్రిష్ణ, టీడీపీ నాయకులు కొట్టాల వెంకట్రామచౌదరి, రమేష్‌నాయక్, బాలన్న, మాబాష, రామయ్య, అక్బర్, కోటేష్‌గౌడ్, వెంకటరెడ్డి, సోమశేఖర్, రామలింగయ్య, బలరాముడు, బోల మల్లికార్జున, రాతన మైరాముడు, ఎఫ్ఏలు బత్తిన దేవేంద్ర, వెంకటన్న, సతీష్‌చౌదరి, జయరాం, ఎర్రగుడి గోవిందు, చెన్నంపల్లి నారాయణ పాల్గొన్నారు.

# మహిమాన్వితుడు తాండవ మల్లేశ్వర స్వామి



పూజలందుకుంటున్న శివలింగం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొత్తపల్లిలో వెలిసిన తాండవ మల్లేశ్వర స్వామి మహిమాన్వితుడిగా కొనసాగుతున్నారు. ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉన్నది. ఈ ఆలయంలో వెలిసిన శివలింగం స్వయంభుగా వెలిసి శ్రీశైలంలోని జ్యోతిర్లింగాన్ని పోలి ఉంటుందని భక్తుల అపార నమ్మకం. అందువల్ల ఈ ఆలయంలో ఉన్న శివలింగానికి ప్రత్యేక చరిత్ర ఉంది. ఈ ఆలయం దాదాపు 5 వేల సంవత్సరాల క్రితం జనమే జయరాజు కాలంలో నిర్మించినట్లు పూర్వికులు తెలుపుతున్నారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో పూజలు వైభవంగా జరుగుతున్నాయి. మహిమ గల దేవుడిగా తాండవ మల్లేశ్వర స్వామి విరాజిల్లుతున్నారు. ఈ ఆలయంలో పూజలు నిర్వహిస్తే కోరుకున్న కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఈ మల్లేశ్వర స్వామిని భక్తులు ప్రత్యేక శ్రద్ధతో కొలుస్తారు. ఈ స్వామి వారి ఉత్సవాలను సంక్రాంతి పండుగకు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ ఉత్సవాలకు తరలివస్తారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.

**13 నుంచి స్వామి వార్ల ఉత్సవాలు**

ఈ నెల 13వ తేదీ నుంచి తాండవ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అధికారి కార్తీక్, ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. 13న ఉదయం స్వామి వారికి బిందె సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ ఉంటుందన్నారు. 14న స్వామి వారికి బిందె సేవ, రుద్రాభిషేకం, సాయంకాలం వేళ ప్రదోష పూజలు, రాత్రి 8:30 గంటలకు స్వామి వార్ల కళ్యాణం జరుగుతుంది. 15న స్వామి వారికి బిందె సేవ, రుద్రాభిషేకాలు, సభా పూజలు ఉంటాయని తెలిపారు. రాత్రి వేళలో ప్రభోత్సవం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16న బిందె సేవ, రుద్రాభిషేకం, పార్వేట ఉత్సవాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటాం: డీఈవో



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సెలవుల నేపథ్యంలో అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఖచ్చితంగా సెలవులు పాటించాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి పాఠశాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్ అన్నారు. శని వారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలు తరగుతులు నిర్వహిస్తున్నట్లు టీచర్లు, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇక మీదట ఫోన్ కాల్స్ వస్తే సదరు పాఠశాలలపై వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# మినీ గోకులం షెడ్లు ప్రారంభం



మినీ గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని మెట్టుపల్లి, వెంగళాంపల్లె చిన్నపూదిళ్ళ, చంద్రపల్లి, పోతుదొడ్డి, పిఆర్.పల్లి, నల్లమేకలపల్లె, గుడిపాడు గ్రామాలలో మినీ గోకులం షెడ్లను మండల టిడిపి ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజాపీరా, నాయకులు గడ్డం అంకిరెడ్డి, తొప్పెల శ్రీనివాసులు, చంద్రపల్లి లక్ష్మినారాయణయాదవ్‌ల చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఏపిఓ రమణ, రవీంద్ర, పశువైద్యాధికారి విద్యాసాగర్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెట్టుపల్లె సుదర్శన్, వెంగళాంపల్లె శంకర్, వెంకటప్ప, పురుషోత్తంరెడ్డి, కొమ్మెమర్రి వెంకటరాముడు, కడితం ప్రతాప్‌రెడ్డి, కార్యకర్తలు, ఆయా గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలో రైతులకు మంచి రోజులు వచ్చాయి : ఎమ్మెల్యే జయసూర్య



గోకులం షెడ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మిడుతూర్ మేజర్ న్యూస్ :** మిడుతూరు మండలం రోళ్ళపాడు గ్రామంలో మినీ గోకులం షెడ్డును నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో రైతులకు మంచి రోజులు వచ్చాయని ఎన్ ర్ జి జి ఎస్ పథకంతో ప్రభుత్వం రాయితీ గోకులాలుమంజూరు చేసి రైతులు ఏర్పాటు చేసుకున్నట్లు ప్రభుత్వం అవకాశం కల్పించింది.పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం మినీ గోకులం షెడ్లను ఏర్పాటు చేసిందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు మిడుతూరు మండలం లో మినీ గోకులాలు51 మంజూరయ్యాయి అయితే గత ప్రభుత్వంలో మినీ గోకులాలను జగన్మోహన్ రెడ్డి బిల్లు చేయకుండా ఆపారు 2018 కంటే ముందు మినీ గోకుల ఏర్పరచుకున్న వారికి కూడా తారతమ్యం లేకుండా గోకులం మంజూరు చేశామని గిత్త అన్నారుఉపాధిహామీ పథకం, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఎంపీడీవో దశరథ రామయ్య ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులుయి.టీడీపీ మండల అధ్యక్షుడుకాతా, రమేష్ రెడ్డి మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి సర్పంచ్ వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్ స్వామి రెడ్డి సుధాకర్ రెడ్డి,అలగనూరు సుధాకర్ యాదవ్ మాజీ సర్పంచ్ నాగేంద్ర,నరసింహ గౌడ్,సెబ్ బాషా ఎమ్మార్వో శ్రీనివాసులు,ఏపీవో జయంతి సిబ్బంది వెటర్నరీ డాక్టర్ సాయినాథ్ రెడ్డి తదితర నాయకులు అధికారులు,పాల్గొన్నారు.

## అక్రమంగా ఎర్రమట్టి తరలింపు..!




అనుమతులు లేకుండా ఎర్రమట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, పట్టుబడిన ఏడు ట్రాక్టర్లు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో యదేచ్ఛగా అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లును ఎస్ఐ తిమ్మారెడ్డి పట్టుకున్నారు. రాబడిన సమాచారం మేరకు మండలంలో శనివారం స్థానిక ముక్కలగట్టు కొండ పరిసరాల ప్రాంతం నుండి అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న సంచారం అందుకున్న ఎస్ఐ తిమ్మారెడ్డి తన సిబ్బందితో కలిసి ఎర్ర మట్టి తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని స్టేషన్ తరలించారు. ప్రభుత్వం పేరు చెప్పి బడా నాయకుల పేరుచెప్పి మండలంలో యదేచ్ఛగా మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. అటు మైనింగ్ అధికారుల, ఇటు మండల అధికారుల అనుమతులు లేకున్నా వున్నట్టు చెప్పి కొండను పిండిచేస్తున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల పేరు చెప్పి ఇతరులకు అమ్ముకుంటున్న ఘటనలు అనేకం. శని ఆది వారాలు వచ్చిందంటే చాలు అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా ఎర్ర మట్టిని యదేచ్ఛగా తరలిస్తున్నారు. అందులో భాగంగా శనివారం సెలవు దినం కావడంతో ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు ఎక్కంగా ఏడు ట్రాక్టర్లు ఒక్క జేసిబి తో కొండకు కన్నం పెట్టి ఎర్ర మట్టిని గ్రామాలకు తరలిస్తుండగా సంచారం అందుకున్న ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఎర్ర మట్టి లోడుతో వున్న ఏడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని స్థానిక స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన ట్రాక్టర్లను వాటి యజమానులపై,ఎర్ర మట్టి తరలింపు చర్యలు చెప్పటిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని మండలానికి ప్రకృతి అందమైన కొండ ను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతుల సంపదను సృష్టించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**రైతులకు లాభాలు వస్తే అందరికీ వచ్చినట్లే**
**గుడికల్లు గ్రామంలో మినీ గోకులం షెడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ**



మినీ గోకులం షెడ్డు ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పాడి పరిశ్రమను ముందుకు తీసుకెళ్లి, రైతులకు సంపదను సృష్టించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామంలో మినీగోకులం షెడ్డు నిర్మాణం పూర్తి చేసిన వాటిని ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూరైతులు వేసే పంటలకు లాభాలువస్తే గ్రామానికి, నియోజకవర్గాలని, రాష్ట్రానికి లాభం వచ్చినట్లేనని, కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. 90 శాతం సబ్సిడీతో పశువుల షెడ్ నిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇటువంటివి షెడ్డు లను నిర్మాణం చేపట్టడం, రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఇంటి ముందు రోడ్డు వేయలేని పరిస్థితికి తీసుకోచ్చారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో పశువులకు భీమా సౌకర్యం కల్పిస్తూ, పశువుల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో శ్రద్దా పెట్టిందన్నారు. సంపదను సృష్టించకూడా ముందుకు వెళ్లిన వైసీపీ పార్టీకి ప్రజలు వాతలు పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కళ్లకు కనపడే విధంగా పనులు చేపడుతున్నామని, ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్న ప్రతి రైతుకు గోకులం షెడ్ ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మినీగోకులం పథకంను రైతులు వినియోగించుకోవాలి



మినిగోకులం షెడ్లో మాట్లాడుతున్న ఎంపీడీవో మణిమంజరి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినిగోకులం షెడ్ల పథకంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మణిమంజరి, ఈవోఆర్డి అనంత శయన కోరారు. శనివారం మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో మినిగోకులం షెడ్డు ఎంపీడీవో మణిమంజరి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకంను ఏర్పాటు చేసిందన్నారు. గోనెగండ్ల మండలంకు మొదటి విడతగా 50మినిగోకులం షెడ్లు మంజూరు కాగా రెండో విడదతలో మరో 25 షెడ్లు మ ంజూరు అయ్యాయని తెలిపారు. అందులో ఇప్పటికి వరకు 20 షెడ్లు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ షెడ్ ల ద్వార పశువులు పేడ వృదాకాండు ఉంటుందని దీ న్ని రైతులకు పేడ పొలంకు ఎరువుగా వాడుకునేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఒక్క షెడ్కు సబ్సీడి కింద రూ. 1.80 లక్షలు విడుదల చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నజీర్, తిరుపతయ్య, గౌండరహంతుల్లా, నరసింహ, అల్లివపీరా, బండపల్లిఓబులేష్ కొత్తింటి పకృద్దీన్, డీలర్పకృద్దీన్, నాగన్న, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలు పాటించని ప్రైవేట్ పాఠశాల

**-సెలవులో వర్క్ షాప్ నిర్వహించిన గ్లోబల్ జీనీయస్ స్కూల్**
**-200 మంది ఉపాధ్యాయుల తో వర్కు షాప్**
**-ఎంఈఓలకు సైతం తెలియని వైనం**



మండలంలో శనివారం గ్లోబల్ జీనియస్ స్కూల్ లో వర్కు షాప్ నిర్వహిస్తున్న దృశ్యం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి మండలంలోని జీనియస్ గ్లోబల్ స్కూల్ వర్కు షాప్ నిర్వహించిన ఘటన అహనివరం మండలంలో చోటు చేసుకుంది. మండలంలో కొత్తగా వెలసిన గ్లోబల్ జినియస్ స్కూల్ సంస్థ ప్రభుత్వ ఆదేశాలు తునలో తొకింది. ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఎటువంటి వర్క్ షాప్ లు నిర్వహించరదన్న ప్రభుత్వ ఆదేశాలను విస్మరించి 200 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు విద్యార్థుల తల్లి దండ్రులతోపాటు విద్యార్థులు కూడ వచ్చినట్లు సమాచారం. గ్లోబల్ జూనియర్ స్కూల్‌కు ప్రీ ప్రైమరీకి తరగతులకు సంబంధించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని, రెండో శనివారం, సంక్రాంతి సెలవుల్లో ప్రైవేట్ పాఠశాలలో సెలవు దినాల్లో వర్క్ షాపులు నిర్వహించడం పట్ల భారీ ఎత్తున విద్యార్థి సంఘాల నుంచి ఫిర్యాదులు నెలకొన్నాయి. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారిని జ్యోతిని వివరణ కోరగా తమ ఎలాంటి సమాచారం గాని అనుమతులు లేకుండా జీనియస్ గ్లోబల్ స్కూలు యాజమాన్యం ఉపాధ్యాయులకు వర్క్ షాపులు నిర్వహించడం ప్రభుత్వ ఆదేశాలు విస్మరించడమేనని సంస్థ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఇండిచిప్ సెమీ కండక్టర్స్ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం

**(మొదటిపేజి తరువాయి..)**



తయారీలో దృష్టి సారించడంతో భారతదేశం సాంకేతికత అభివృద్ధి, స్థిరత లక్ష్యాలకు కీలంగా తోడ్పడనుంది. నవంబర్ 2024లో ప్రకటించిన సెమి కండక్టర్ పాలసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ తయారీలో హబ్‌గా మారుస్తుంది. ఈ కొత్త ఎస్ఐసీ ఫ్యాట్ సౌకర్యం ప్రారంభంలో నెలకు 10,000 వాఫర్స్ ఉత్పత్తి సామర్థ్యంలో ప్రారంభమవుతుంది. తదుపరి 2-3 సంవత్సరాల్లో 50,000 వాఫర్స్ ఉత్పత్తికి చేరుకోనుంది. ఈ పెట్టుబడి ఆత్మ నిర్బర్ భారత్ దృష్టిలో అనుసంధానమై విద్యుత్ వాహనాలు, నూతన ఇంధన పరికాలు, మరియు పునరుత్పత్తి శక్తి పరిష్కారాల యొక్క పెరుగుతున్న గ్లోబల్ ఆడిమాండ్‌ను తీర్చేందుకు దోహదం చేస్తుంది. ఈ అవగాహన ఒప్పందం ఇండిచిప్ మేనేజర్ డైరెక్టర్ పీయూష్ బిచ్చోరియా మరియు ఏపీ ఈడీబీ సీఈవో సాయికాంత్‌శర్మ మధ్య సంతకమైంది. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఇండిచిప్ డైరెక్టర్లు సందీప్‌గార్గ్, వెబబ్‌చాంత్, బిజినెస్ స్ట్రాటజీ ప్రెసిడెంట్ రవి, జేవీ భాగస్వామి ప్రతినిధులు డేవిడ్‌యార్క్‌యువాన్‌చాంగ్(చైర్మన్, యితో మైక్రో టెక్నాలజీ కార్పొరేషన్, జపాన్) మోటోసుగికీసుకే(సీఈవో వైఎంటీసీ),ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ ఈ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్ వినూత్న పాలసీలు, బలమైన మౌలిక సదుపాయాల ద్వారా ఆధునిక పరిశ్రమలను ఆకర్షించే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. టాలెంట్‌ను పెపొందించడానికి, మెరుగైన మద్దతు అందించడానికి మేం తీసుకుంటున్న చర్యలు ఈ ప్రాజెక్టు విజయానికి తోడ్పాడతాయాన్నరు. భారతదేశం యొక్క గ్లోబల్ సెమీ కండక్టర్ అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తామన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్‌ను తయారీ రంగంలో అగ్రగ్రామిగా నిలబెట్టడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ ఎస్ఐసీ ఫ్యాట్ స్థాపన వేలాది ఉద్యోగులను సృష్టించడమే కాకుండా నూతన ఆవిష్కరణలకు, అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఇండిచిప్ మేనేజింగ్ డైరెక్టర్ పీయూష్ బిచ్చోరియా మాట్లాడుతూ సాంకేతిక ఆవిష్కరణల ద్వారా జాతీయ నిర్మాణానికి మేం కట్టుబడి ఉన్నామనే సంకేతం ఈ ప్రాజెక్టు అన్నారు. సిలికాన్ కార్బైడ చిప్స్‌పై దృష్టి సారించడం ద్వారా భారతదేశం యొక్క తయారీ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా గ్లోబల్ సెమీకండక్టర్ పరిశ్రమకు మేం తోడ్పాడుతామన్నారు.

## పొగాకు రైతు విలవిల..యజమాన్యం జేబు కళకళ

**వెల్దుర్తిరూరల్,మేజర్‌న్యూస్‌:** ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చిందనీ ఆనందపడాలో.. పండించిన పంటకు ధర లేదని బాధపడాలో దిక్కుతోచని స్థితిలో పొగాకు రైతు అల్లాడిపోతున్నాడు. పంట సాగు చేసి, చేతికి వచ్చిన సమయంలో పంట దగ్గరకే వచ్చి మంచి ధర ఇస్తామంటూ నమ్మబలికి, తీరా పంటను తీసుకొని వెళ్ళి గోడౌన్ వద్ద ఉంచితే అప్పుడు చెప్పిన ధర ఇవ్వలేమంటూ సదరు గోడౌన్ యాజమాన్యం చెప్పడం, ఇష్టమైతే ఇవ్వండి, కష్టమైతే తీసుకెళ్ళడంటూ రైతులకు చెప్పడంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు ఇచ్చుకోలేక, తీరా ఆ పంటను ఇంటికి తీసుకెళ్ళలేక పొగాకు రైతులు డైలమాలో కొట్టుమిట్టాడుతున్నారు. వెల్దుర్తి పట్టణానికి సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే చెరుకులపాడు క్రాస్ రోడ్డులో ఉన్న గోడౌన్‌లో ఈ తంతు జరుగుతుంది. సాగు ప్రారంభంలో పొగాకు రైతుల వద్దకు వచ్చిన పొగాకు కంపెనీ యాజమాన్యం, మంచి ధర ఇస్తామంటూ వెల్దుర్తి మండల రైతులకు మాయమాటలు చెప్పి, తీరా పొగాకును గోడౌన్‌కు తీసుకొచ్చిన తరువాత అప్పుడు ఆ ధర ఇప్పుడు ఇవ్వలేమనీ, ప్రస్తుతం మేము చెప్పే ధరకు పొగాకును ఇవ్వాలని, లేకపోతే మీ పంటను మీరు తీసుకెళ్ళ వచ్చంటూ మాటమార్చడంతో



కంపెనీ యాజమాన్యాన్ని నిలదీస్తున్న పొగాకు రైతులు

పొగాకు రైతు కాస్తా మనకబారిపోతున్నాడు.

వీటన్నింటీని పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు సైతం తమకేమి పట్టనట్టు వ్యవహరించడం దారుణమంటూ రైతన్నలు వాపోతున్నారు. కంపెనీ యాజమాన్యం చేసిన మోసానికి సంబందిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై రైతులు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు. కావున జిల్లా యాంత్రాంగం కాస్త రైతుల ఆరుగాల కష్టాన్ని గుర్తించి, పొగాకు మంచి ధర ఇప్పించేలా చర్యలు తీసుకోవాలంటూ మండల రైతులు కోరుతున్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని తరిగోపుల గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న 207వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నారాయణ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డిలు వడ్డె ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వడ్డె ఓబన్న బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర యోధులలో ఒకరని అన్నారు. ఆయన జీవితాన్ని అందరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, వడ్డె దుబ్బ వెంకటేశ్వర్లు, వడ్డె సుంకన్న, వడ్డె పాపారాయుడు, వడ్డె బీసన్న, వడ్డె శేఖర్ వడ్డె రంగస్వామి, ధర్మరాజు, రామకృష్ణ, వడ్డె ఎల్లయ్య, చాకలి నాగేశ్వర్ రావు, వడ్డె అర్జున్, వడ్డె బాబు, తదితరులు పాల్గొన్నారు.



# వైయస్.ఆర్ మండల అధ్యక్షునిగా రామాంజనేయులు నియామకం


వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షునిగా ఎన్నికైన రామాంజనేయులును సన్మానిస్తున్న దృశ్యం

**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా మునగాలకు చెందిన రామాంజనేయులును పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించినట్లు శనివారం గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పి.ఎన్. అస్లాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండల అధ్యక్షునిగా నియామకం అయిన రామాంజనేయులును శాలువా కప్పి పూలమాలతో సత్కరించామన్నారు. గత కొన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి రామాంజనేయులు కృషి చేశారన్నారు. ఆయన సేవలను గుర్తించి అధిష్టానం మండల అధ్యక్షునిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి సహాయ సహకారాలను అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ బోయ లక్ష్మన్న, కౌన్సిలర్ ఖలీల్ భాష,పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమరి మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో వెలసిన లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయలం మండలంలోని మద్దూరు గ్రామంలో ఉత్తర ముఖ ద్వారంతో వెలసిన సుప్రసిద్ధ, చారిత్రాత్మకమైన, పురాతనమైన వైష్ణవాలయం శ్రీలక్ష్మీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం.ఈ ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలలో భాగంగా శనివారం ఈఓ నర్సయ్య ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీప్రసన్న వెంకటేశ్వరస్వామి కళ్యాణం భక్తులకు కనుల విందుగా, రమణీయంగా, కమనీయంగా వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ కార్యక్రమానికి ఉభయ దారులుగా గ్రామానికి చెందిన ప్రవీణ్, సింధూ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక బృందం సభ్యులు మామిడి కిషోర్ శర్మ, సాయి శ్రవన్ శర్మ, అభినయ్ శర్మల వేద మంత్రోచ్ఛరణలతో లోక కళ్యాణార్థమై ఉదయం గణపతి పూజ, రుద్రాభిషేకం, నవగ్రహ పూజ, సుదర్శనహోమం కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం స్వామివారి కళ్యాణంలో భాగంగా పుణ్యహవాచనం, కంకణధారణ. కన్యాదానం, యజమాని సంకల్పం. భక్తసంకల్పం. మహా సంకల్పం. మంగళ సూత్రాధారణ


మద్దూర్లో వెంకటేశ్వర స్వామి కళ్యాణం చేస్తున్న దృశ్యం

ఘట్టాలతో శాస్త్రోక్తంగా వేద మంత్రోఛ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా, కనుల విందుగా ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకించి భక్తిపరవశంతో పులకించారు. చివరగా నక్షత్ర హారతి, మంగళ హారతి కార్యక్రమంతో కళ్యాణం ముగిసింది. ఆనంతరం కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు భోజన సదుపాయాన్ని ఉభయదారుల కుటుంబ సభ్యులైన పత్తి చిన్నదస్తగిరి, లక్ష్మీనరసమ్మ దంపతులు భోజన సదుపాయాన్ని కల్పించారు.

# డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త


డ్రైనేజీ సమస్య నుఎమ్మెల్యే గిత్త వివరిస్తున్న మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి

**మిడుతూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న డ్రైనేజీ, కల్వర్టు పనులను నందికొట్కూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైనేజీ కల్వర్టుల పనులలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని తెలిపారు. గత ప్రభుత్వంలో బస్టాండ్ ఆవరణలోని మురుకునీరు నిలబడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బస్టాండ్ లో నిలబడాలంటేదుర్వాసన వస్తుందని మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి నా దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులను డ్రైనేజీ సమస్య తీర్చాలని ఆదేశించినట్లు తెలిపారు. గత పాలకులు ఐదేళ్ల లోప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలిసిన విషయమే దీన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీని రోడ్డు కంటే ఎత్తుగా చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేసి మురుగునీరును రోడ్డుపైకి రాకుండా కాలువలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డిస ర్వోత్తమ్ రెడ్డి పైపాలెం శ్రీనివాసరెడ్డినరసింహా గౌడ్ ఎంపీడీవో దశరథ రామయ్య ఎమ్మార్వో టి.శ్రీనివాసులుఇఓర్‌డి.సంజన్న పాల్గొన్నారు.

# అక్రమార్కులకు అడ్డాగా మంత్రాలయం బస్టాండ్

**(మంత్రాలయం) ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

మంత్రాలయం బస్టాండ్ అక్రమణలకు, అక్రమ వ్యాపారులకు అడ్డాగా మారింది .. ఏ వ్యాపారం కొనసాగాలన్నా ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణం అడ్డంగా వాడుకోవచ్చు అనుకుంటున్నారు. అక్కడి అక్రమ వ్యాపారులు.. ఇసుక వ్యాపారం మొదలుకుని , రాఘవేంద్ర స్వామి భక్తులకు వాహనాల పార్కింగ్ వరకు అంతా వ్యాపారమే.. వారి వ్యాపారాలకు బస్టాండు వాడుకుంటున్న నేపద్యంలో ఇటు ఆంధ్ర బస్సులు, అటు కర్ణాటక, తెలంగాణ బస్సులు నిలుపుదలకు అడ్డంగా నిలిచారు. ఈ తతంగాన్ని ఏ ఒక్క అధికారి పట్టించుకున్న పాపాన పోలేదనే విమర్శలు ఉన్నాయి.. బస్టాండుకు సమీపంలో ఉన్న పెద్దపెద్ద లాడ్జింగ్‌లు సెల్లార్‌లేక వారి వసతి భవంతులకు వచ్చె భక్తులను నిలువునా దొచుకుంటున్నారు. వాహనాలు నిలుపుకునుటకు ఆర్టీసి బస్టాప్‌ను అడ్డంగా వాడేసుకుంటున్నారు. అంతటితో ఆగక భక్తుల నుండి పార్కింగ్ రుసుము వసూళ్లు చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఆర్టీసి కార్యాలయానికి చలాన్లు కడుతున్నాం అనే మాయమాటలతో మరో నిలువు దోపిడికి పాల్పడుతున్నట్టు ప్రదాన ఆరోపణలు ఉన్నాయి. వసతి సముదాయాల యాజమాన్యం ఇష్టారాజ్యంతో అంతా ఆక్రమణలకు గురి అవుతుంది.. కేవలం భక్తుల కార్లు నిలుపుదలనే అనుకుంటే ఇక్కడనే గుట్టు చప్పుడు కాకుండా ఇసుకాసురులు తమ వ్యాపారాలకు సైతం బస్టాండు ప్రాంగణం అడ్డాగా మార్చుకుని ఇసుక డంప్‌యార్డులను తలపించేశారు. బస్టాండు స్థలన్ని అక్రమ వ్యాపారాలకు వాడుకునే పరిస్థితులు నెలకున్నా ఆర్టీసి అధికారులు నిమ్మకెత్తకున్నారు. ఇలా వసతి గృహ యజయానుల నుండి, ఇసుక వ్యాపారులనుండి అక్కడి అధికారులకు ఎంతమోత్తం లెక్కలు ముడుతున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. దుకాణ సముదాయం నిర్మాణంలో ఉన్న నేపద్యంలో అక్కడ ఇసుకాసురులు చీకటి వ్యాపారాలకోసం సందిట్లో సడుమియాలుగా మారి వ్యాపారాలను మూడు పూలు ఆరుకాయలుగా మలుచుకున్నారు. ఇక బస్టాండు లోపలకు వసతి సముదాయ భవంతుల ప్రదాన ద్వారాలు, గేట్లు ఏర్పాటు చేసుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారు.. ఇప్పటికే మంత్రాలయం బస్టాండ్ కర్ణాటక ఆర్టీసి బస్టాండ్‌లా తలపిస్తుంటే ఇక అక్రమార్కుల చేష్టాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.. దీనిపై జిల్లా అధికారులు పట్టించుకోవాల్సి ఉంది..

**చర్యలు తీసుకుంటాం .. డిఎం :** మంత్రాలయం బస్టాండ్ అక్రమణలు, కారుపార్కింగ్ లపై ఎమ్మిగనూరు ఆర్టీసి డిపో మేనేజర్ అమర్నాత్‌ను మేజర్‌న్యూస్ వివరణ కోరగా అక్రమణలపై చర్యలు తీసుకుంటాం అన్నారు.




# గోకులం షెడ్లు ప్రారంభం



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం మినీ గోకులం షెడ్లను ఏర్పాటు చేసిందని వేంపెంట టిడిపి నాయకులు లక్ష్మీ కాంత్‌రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ గౌడ్,లుఅన్నారు.వేంపెంట గ్రామంలో ఉపాధిహామీ పథకం, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఏపీవో విమలమ్మ ఆధ్వర్యంలో ఆ గ్రామ సర్పంచ్ మాణి క్యమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ పీఓ విమలమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవ సాయానికి అనుబంధంగా రైతులు పశు పోషణ పై ఆధారపడి జీవనం సాగిస్తుంటారని, అలాంటి వారికి అండగా ఉండేందుకు ప్రభుత్వం గోకులాల పేరిట షెడ్లు నిర్మిస్తోందని తెలిపారు. దీన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గంట రమేష్, లెనిన్ బాబు,బాలస్వామి,,లక్ష్మన్న, దానమయ్య, మల్లికార్జున నాయుడు గంట మధు చంద్రశేఖర్ గౌడ్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలంలో రాష్ట్ర గ్రిడ్ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పూజలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల క్షేత్రాన్ని రాష్ట్ర గ్రిడ్ మరియు ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ఏకెవి.భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. ఈయన అహోబిలం క్షేత్రం చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.. అనంతరం వారు ఆలయంలో కొలువై ఉన్న ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, అమృతవల్లి అమ్మవారికి


ఆశీర్వదిస్తున్న అర్చకులు

ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయమండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.. డైరెక్టర్ వెంట ఆళ్లగడ్డ విద్యుత్తు డిఈఈ రవి కాంత్ చౌదరి, ఆళ్లగడ్డ ఏఈ వెంకట కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** బీసీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవోచంద్రశేఖర్ శనివారంతెలిపారు. ఓబి ఎంఎంఎస్ ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నందుకు జనవరి 16 గడువు ఉందని దరఖాస్తు చేసుకునేందుకు తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం బ్యాంక్ పాస్ పుస్తకం పాస్ ఫోటో సైజు ఫోటోతోపాటు డిగ్రీ డిప్లమా ధ్రువీకరణ పత్రం జతచేయాలని చెప్పారు లబ్ధిదారుల వయస్సు 21 నుంచి 60 ఏళ్ల మధ్య ఉండాలని తెలిపారు అర్హులైన వారు గ్రామ వార్డు సచివాలయాలలో లేదా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# జీడీపీ కింద జోరుగా వరినాట్లు


వేముగోడు దగ్గర జీడీపీ కింద వరినాట్లు వేస్తున్న రైతు కూలీలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి రైతులు తమ వ్యవసాయ పొలాల దగ్గర వరినాట్లు వేస్తున్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు కింద పంట పోలాలలో వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. మండల వ్యాప్తంగా దాదాపు 700 ఎకరాలు వరి నాట్లు వేస్తున్నారు. రైతులు బావులు, బోర్ల దగ్గర వరి నాట్లను వేస్తున్నారు. అలాగే గాజులదిన్నె ప్రాజెక్ట్ ఎగువ, దిగువ ప్రాంతలలో వరి నాట్ల సాగు జోరందుకుంది. సోనా మసూర్, జిలకర సోనా, 65 డీపీ, తెల్ల హంస, కర్నూలు సోనా, రకాలను సాగు చేస్తున్నార 8. పత్తి, వేరుశనగ, పంటను తీసివేసి వరిని సాగు చేస్తున్నారు. గాజులదిన్నె, ఐరన్బండ, హెచ్ కైరవాడి, వేముగోడు, పుట్టపాశం, పెద్ద నేలటూరు, ఎన్నెకండ్ల, గోనెగండ్ల గ్రామాల్లో అధికంగా వరి సాగు చేస్తున్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుడు మృతి

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండలంలోని రామచంద్రాపురం గ్రామ రెవెన్యూ సహాయకుడు తోట శేఖర్ శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా మృతుని పార్థివదేహానికి జూనియర్ అసిస్టెంట్ చిన్న గోవిందు, గ్రామ రెవెన్యూ అధికారి నారాయణస్వామి, రేవనూరులు పూలమాల వేసి సంతాపం ప్రకటించారు. అనంతరం మృతుని కుమారునికి తహశీల్దార్ కార్యాలయం తరపున రూ.25లను దహన సంస్కారం నిమిత్తం అందించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభద్ర మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం రావాల్సిన బెనిఫిట్స్‌లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చిన్న గోవిందు, వి.ఆర్.ఒలు నారాయణస్వామి, రేవనూరు, గ్రామ రెవెన్యూ సహాయకులు నాగరాజు, తిరుపాలు, చంటి, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# నంద్యాల మున్సిపాలిటి 'కేరాఫ్' వివాదాలు

- కమిషనర్ చుట్టు బిగిసుకుంటున్న ఉచ్చు ● కమిషనర్‌పై తీవ్ర అవినీతి ఆరోపణలు ● డీజల్ డీలర్ ఆరోపణలపై ఆర్డీ విచారణ
- కార్యాలయంలో దస్త్రాలు తనిఖీ
- స్థలాల పరిశీలన ● త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక
- తాజాగా కార్యాలయంలో మాజీ సైనికుడి మృతి





డీజల్ డీలర్ వెంకటేశ్వర్లు



కమిషనర్ నిరంజన్‌రెడ్డి



ఆర్‌డి విశ్వనాథం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
వివాదాలకు నంద్యాల మున్సిపాలిటి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. సాక్ష్యాత్తు కమిషనర్ నిరంజన్‌రెడ్డిపై డీజల్ డీలర్ వెంకటేశ్వర్లు చేసిన అవినీతి ఆరోపణ లు నంద్యాల మున్సిపాలిటీని కుదిపేస్తున్నాయి. మున్సిపల్ ఉన్న తాధికారుల ఆదేశాలతో వెంకటేశ్వర్లు ఆరోపణలపై మున్సిపల్ ఆర్డీ విశ్వనాథం విచారణ చేపట్టారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో దస్త్రాలను తనిఖీ చేశారు. విఎల్‌టి కోసం వెంకటేశ్వర్లు సంప్రదించిన స్థలాలను ఆర్డీ పరిశీలించారు. ఆర్డీ విచారణ అనంతరం కార్యాలయంలో ఓ మాజీ సైనికుడు మృతి చెంద డం మరో వివాదానికి తె రలపింది. కమిషనర్‌పై ఆరోపణలు చేసిన వెంకటేశ్వర్లుతో ఆర్డీ ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కమిషనర్ నిరంజన్‌రెడ్డి చుట్టు అవినీతి ఆరోపణల ఉచ్చు బిగుసుకుంటుంది. కమిషనర్ పై దాడికి యత్నించిన డీజల్ డీలర్ వెంకటేశ్వర్లును బనగానపల్లె కోర్టులో హాజరు పరచగా జడ్జి బెయిల్‌ను మంజూరు చేశారు. వివరాల్లోకి వెళ్లితే... సార్వత్రిక ఎన్నికలకు ముందు సాధారణ బదిలీలలో కమిషనర్ నిరంజన్‌రెడ్డి నంద్యాలకు వచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నంద్యాల మున్సిపాలిటి కేంద్రంగా వివాదాస్పద అంశాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తూ వస్తున్నాయి. ప్రారంభంలో సాక్షాత్తు మంత్రి ఫరూక్ ఆయన కుటుంబసభ్యులకు చెందిన ఒక ఖరీదైన స్థలానికి విఎల్‌టి వేసిన విషయం పాఠకులకు విధితమే. అప్పట్లో నంద్యాల మున్సిపాలిటీలో పెద్ద దుమారమే చెలరేగింది. ఈ ఘటనలో ముగ్గురు మున్సిపల్ ఉద్యోగులపై సస్పె న్షన్ వేటు పడింది. ఆ తర్వాత మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సాకు కమిషనర్‌కు మధ్య విభేదాలు పొడచూపిన విషయం వెలుగులోకి వచ్చింది. గత బుధవారం డీజల్ డీలర్ వెంకటేశ్వర్లు కమిషనర్ నిరంజన్‌రెడ్డిపై దాడికి యత్నించడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ప్రధానంగా రెండు అంశాలు ఇద్దరి మధ్య విభేదాలకు కారణమయ్యాయి. అందులో ముఖ్యంగా నిరంజన్‌రెడ్డి కమిషనర్‌గా ఒంగోలులో పని చేసే సమయంలో వెంకటేశ్వర్లు కుమారినికి మంజూరైన పెట్రోల్ బంక్ అనుమతి అంశం ఒకటి కాగా, నంద్యాల మున్సిపాలిటి పరిధిలోని పద్మావతినగర్‌లో రోడ్డు డివైడర్‌లో కొంత భాగం తొలగించేది మరొకటిగా తెలుస్తోంది. రెండు అంశాల్లో కమిషనర్ నిరంజన్‌రెడ్డికి పనుల నిమిత్తం నగదు ఇచ్చినట్లుగా వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు.

ఇదే అంశాలపై ఆయన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. అంతకు ముందు శ్రీనిధి హోటల్ సమీపంలో కమిషనర్ నిరంజన్‌రెడ్డిపై వెంకటేశ్వర్లు దాడికి యత్నించినట్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. ఈ క్రమంలో కమిషనర్ ఫిర్యాదు మేరకు రెండవ పట్టణ పోలీసులు వెంకటేశ్వర్లుతోపాటు ప్రముఖ ఆర్యవైశ్యుడు భవనాశి వాసుపై కేసు నమోదు చేశారు. కమిషనర్ ఫిర్యాదులో పద్మావతినగర్‌లోని భవనాశి వాసుకు చెందిన స్థలం ఎదుట డివైడర్‌లో కొంత భాగాన్ని తొలగించేందుకు వెంకటేశ్వర్లు సంప్రదించారని ప్రస్థావిస్తూనే అదే ప్రాంతంలో విఎల్‌టి అంశాన్ని పొందు పరచారు. భవనాశి వాసుకు చెందిన స్థలంలో పెట్రోల్ బంక్ మంజూరు కావడంతో ఆ స్థలాన్ని భవనాసి వాసు వెంకటేశ్వర్లుకు లీజుకు ఇచ్చారు. పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలంటే ఎదురుగా ఉన్న డివైడర్‌లో కొంత భాగాన్ని తొలగించాలని వెంక టేశ్వర్లు కమిషనర్ ను సంప్రదించడం ఇందుకు రూ. 50 వేలు విధుల్లో చేరిన మొదటిరోజే ఇచ్చినట్లు తెలిపారు. ఒంగోలులో కమిషనర్‌గా నిరంజన్‌రెడ్డి పని చేసే సమయంలో అక్కడ మంజూరైన పెట్రోల్ బంక్‌కు సంబంధించి మున్సిపల్ అనుమతుల కోసం కమిషనర్ రూ. 3 లక్షలు డిమాండ్ చేయగా, రూ. లక్ష ఆయన ఇంటిలో పని వారికి ఇచ్చినట్లు వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు. ఈ రెండు అంశాలపై గత కొద్దిరోజుల నుంచి మున్సిపల్ కార్యాలయం చుట్టు వెంకటేశ్వర్లు తిరిగినట్లు చెబుతున్నారు. పెట్రోల్ డీలర్‌నన్న కనీస మర్యాద తనకు ఇవ్వకుండా కమీషనర్ తన చాంబర్‌లోకి రానివ్వకుండా అవమానించారని వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం కార్యాలయంలో ఇద్దరి మధ్య స్వల్ప వివాదం జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం శ్రీనిధి హోటల్ సమీపంలో మరోసారి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కమిషనర్‌పై ఒకవైపు దాడికి యత్నం జరగడం మరోవైపు డీజల్ డీలర్ వెంకటేశ్వర్లు తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేయడంతో మున్సిపల్ ఉన్నతాధికారులు విచారణ కు ఆదేశించారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఆర్డీ విశ్వనాథం శుక్రవారం నంద్యాలకు చేరుకొని కార్యాలయంలోని దస్త్రాలను పరిశీలించారు. వివాదాస్పద స్థలాలను పరిశీలించారు. వెంకటేశ్వర్లుతో ఫోన్‌లో మాట్లాడిన ఆర్డీ వెంకటేశ్వర్లుతో నేరుగా మాట్లాడేందుకు ఆర్డీ ప్రయత్నించారు. వెంకటేశ్వర్లు అందుబాటులోకి రాకపోవడంతో ఆయన కార్యాలయంలో విచారణ జరిపారు. విచారణలో వెల్లడైన అంశాలపై నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపనున్నారు. ఇది ఇలా ఉంటే శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగం ఎదుట మాజీ సైనికుడు దౌలౌత్ ఖాన్ మృతి చెందడంతో మరో వివాదానికి కారణమైంది. దౌలౌత్ ఖాన్ మాజీ సైనికుడు ప్రభుత్వం మాజీ సైనికులకు కల్పించే ఇంటి పన్ను మినహాయింపు కోసం నంద్యాల మున్సిపాలిటిలో ధరఖాస్తు చేసుకున్నారు. మున్సిపల్ సమావేశంలో మినహాయింపు ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి గత రెండు నెలల నుంచి దౌలౌత్ ఖాన్ నంద్యాల మున్సిపల్ ఉద్యోగులను సంప్రదిస్తున్నారు. శుక్రవారం ఇదే అంశంపై రెవెన్యూ విభాగంలో ఆయన ఉద్యోగులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఒక సమయంలో ఆయన ఆవేశానికి లోనైనట్లు చెబుతున్నారు. రెవెన్యూ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన దౌలౌత్ ఖాన్ ఎదురుగా ఉన్న గోడపై కూర్చున్న కొద్ది నిముషాలకే కూప్పకూలి పడిపోయారు. అక్కడ ఉన్న వారు ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు ధృవీకరించారు. కౌన్సిల్ ఆమోదం పొందిన రెవెన్యూ అధికారులు మినహాయింపుపై సాగదీయడంపై ఆయన కొద్దిరోజుల నుంచి ఆవేదన చెందినట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. మొత్తం మీద నంద్యాల మున్సిపాలిటి వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది.

## పేద రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం – మంత్రి బి.సి



తిమ్మాపురంలో గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** రాష్ట్ర పేద రైతులందరికి టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్లను వారు ప్రారంభించారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు అధికారులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పశుసంపదమీద ఆధారపడి జీవనం సాగించే చిన్న సన్నకారు రైతులకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం గోకులం షెడ్ల పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ఈ షెడ్లను నిర్మించడం జరుగుతుందని అన్నారు. గతంలో కూడా టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా గోకులం షెడ్ల పథకాన్ని అమలు చేయక ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని తెలిపారు. ఎన్.డి.ఎ కూటమి అధికారంలోకి రావడంతో గోకుల షెడ్ల పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామణ ఉపాధి హామి పథకం కింద ఎంతో ఉత్సాహంతో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేద రైతులందరికీ అండగా నిలవాలన్న ఆలోచనతో ఈ పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. పశుసంపద రైతులకు చేదోడుగా ఉంటుందని వాటి నీడ కోసం పెంపకానికి గోకులం షెడ్లు అనువుగా ఉంటాయని తెలిపారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో ఇప్పటికే గోకులం షెడ్లు మంజూరు కాగా త్వరలో మరింత మంది రైతులకు ఈ పథకాన్ని వర్తింప జేస్తామని 5ఎకరాల భూమి లోపల ఉన్న రైతులందరికీ గోకులం షెడ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వారు తెలిపారు.

## కోడిపందెలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

### – జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివారు, ఇతర ప్రాంతాల్లో కోడి పందెలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందెలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో ఆనందోత్సహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో కోడి పందెలు, జూదాలు తదితర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే దస్తగిరి



మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**గూడూరు , మేజర్ న్యూస్:** ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకొని సద్విని చేసుకోవాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి. కె నాగలాపురం గ్రామంలో రైతులు నిర్మించుకున్న మినీ గోకులం షెడ్లను శనివారం సర్పంచ్ నయోమి ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్క షెడ్డు నిర్మాణానికి రూ. 2.30 లక్షలను అందిస్తుందన్నారు. కొందరు రైతులు ముందుకు వచ్చి గోకులం షెడ్లను పూర్తి చేసుకోవడంతో వాటిని ప్రారంభించామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు, ప్రోత్సాకాలను అర్హులైన వారందరూ వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి, సురేష్, కృష్ణ, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ విద్య, కరాటేను సాధన చేయండి

### – డాక్టర్ హరికిషన్, అవినాష్‌శెట్టి



క్రీడాకారులకు బెల్టులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతి రోజు కరాటే సాధన చేయడం ద్వారా ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని విద్యావేత్త డాక్టర్ హరికిషన్, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్‌శెట్టి అన్నారు. శనివారం నగర శివారులోని ఆదర్శ విద్యామందిర్ హైస్కూల్‌లో ఏబీ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికిషన్, అవినాష్‌శెట్టి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. అనంతరం 19వవార్డు ఇన్‌చార్జి రమేష్‌యాదవ్, శ్రీనివాసులురెడ్డి క్రీడాకారులకు వివిధ బెల్ట్స్, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిగ్ ఫైట్ సెక్రటరీ అబ్దుల్లా, కరాటే శిక్షకులు ఫయాజ్, ఖాజా, షారుఖ్, చంద్ర పాల్గొన్నారు.